క్లుప్తంగా

భూ నిర్వాసితులను ఆదుకోవాలి

చిగురుమామిడి: ఓగులాపూర్ భూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ కోరారు. శనివారం పార్టీ కార్యకర్తలతో కలిసి ఓగులాపూర్‌లో నిర్వాసితులతో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వాసితులకు న్యాయం చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇక్కడి రైతులు పంటలు పండించుకుంటున్నారే తప్ప.. వారికి ఎలాంటి పాసు పుస్తకం, ఆన్‌లైన్ పహాణీలు లేవని అన్నారు. బ్యాంకు రుణాలు, ఇతరత్రా అవసరాలు తీరడం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, నాయకులు బోయిని బాబు, శ్రీకాంత్, గడ్డం చంద్రారెడ్డి, ముస్కు మహిపాల్‌రెడ్డి, ఏలేటి లక్ష్మి, ముస్కు నందవ్వ, ఇల్లందుల రాజయ్య, బద్దం నారాయణరెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

చొప్పదండి: ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వరలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో చొప్పదండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, లోకరాజేశ్వర్‌రెడ్డి, చిలుక రవీందర్, ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల వినయ్‌కుమార్, బందారపు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గంగాధర: ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శనివారం బూర్గుపల్లి గ్రామంలో చొప్పదండి, గంగాధర మండలాల బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సభకు వెళ్లేందుకు వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

వీడ్కోలు హంగామా

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలలో ఐదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శనివారం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మాదుగుల ప్రాన్సిస్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతోపాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలన్నారు. రిటైర్డు హెచ్‌ఎం వెల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్ తదితరులున్నారు.

బోర్నపల్లిలో వైద్యశిబిరం

హుజూరాబాద్: మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి వార్డు కార్యాలయంలో శనివారం ఆయుష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈనెల 18 నుంచి 22 వరకు జరిగే పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత, పౌష్టికాహారం లోపంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నట్లు బోర్నపల్లి ఆయుర్వేదిక్ డాక్టర్ భూక్యా సరోజ తెలిపారు. చెల్పూర్ పీహెచ్‌సీ హెచ్‌ఈవో విజయేందర్ రెడ్డి, ఫార్మాసిస్ట్ రమేశ్, ఎఫ్ఎన్‌వో మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీఎఫ్ అధ్యక్షుడికి సన్మానం

వీణవంక: ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్‌ను కరీంనగర్‌లో ఆర్‌ఎంపీ వైద్యుల అసోసియేషన్, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు డా.మురహరి బుద్దారం, వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, ఉపాధ్యక్షుడు రాజు, మహిళా విభాగం అధ్యక్షుడు శరణ్యరెడ్డి, ఆర్‌ఎంపీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

వీణవంక: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు బొంతుపల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు చదువు జైపాల్‌రెడ్డి చేతుల మీదుగా పొన్నాల పోచయ్యకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు రూ.50వేలు అందజేశారు. రెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహకారంతో పురెల్లా రాజుకు రూ.44వేలను సీనియర్ నాయకులు తాళ్లపల్లి తిరుపతి, ఉయ్యాల నాగరాజు, అడిగొప్పుల వెంకన్న, ఎలుబాక సదయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వడ్డెపల్లి కొంరయ్య చేతుల మీదుగా అందించారు. జున్నూతుల కోమాల్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

పరామర్శ

తిమ్మాపూర్: మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, పొన్నం వెంకటేశ్ అమ్మమ్మ పొన్నం బాలవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ శనివారం పరామర్శించారు. బాలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, మార్కొండ భూమయ్య, నార్ల అశోక్, గుంటి వెంకటేశ్, కొలిపాక కిరణ్, దరిపల్లి వేణుకుమార్, సుదగోని సదయ్య, గీకురు రమేశ్, కందుకూరి శ్రీనివాస్, కామెర బొందయ్య, అహ్మద్ హుస్సేన్ ఉన్నారు.

కూల్.. కూల్.. కూలర్స్

సండే స్పెషల్

- సామాన్యుడికి అందుబాటులో ధరలు
- వేసవిలో పేద, మధ్యతరగతి ప్రజల ఆసక్తి
- ఊపందుకున్న కొనుగోళ్లు


బైక్‌పై కూలర్‌ను తీసుకెళ్తున్న కొనుగోలుదారుడు

జమ్మికుంట: మారుతున్న పరిస్థితులకనుగుణంగా పేద, మధ్యతరగతి ప్రజలు సైతం సౌకర్యాలను సమకూర్చుకుంటున్నారు. వేసవి వచ్చిందంటే ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఇంట్లో కూలర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. సామాన్యుడి ఏసీగా పిలవబడే కూలర్లు వారికి ఉపశమనమిస్తున్నాయి. అందరికీ అందుబాటు ధరల్లో అమ్మకాలు సాగుతున్నాయి. రూ.3,500 నుంచి రూ.6వేల వరకు ధరలున్నాయి. బ్రాండెడ్ కంపెనీల కూలర్ల ధరలు రూ.7వేల నుంచి రూ.16వేల వరకు పలుకుతున్నాయి. సింఫోని, కేనీస్టార్, క్రామ్‌టెన్, ఉషా, వీగార్డు కంపెనీల కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. కరెంట్ బిల్లు తక్కువ వస్తుందని, మరమ్మతు సమస్య రాదని సామాన్యులు నాగపూర్ కూలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. కిరాణం, బట్టలు, పాన్, హోటల్, మెడికల్ దుకాణాల్లో అసంబుల్డ్ కూలర్లు వాడుతుంటారు.


లోకల్ ఫైబర్ కూలర్లు

చల్లదనం కోసమే..



పనుల నిమిత్తం బయటకెళ్లి ఇంటికి అలసిపోయి వస్తాం. వేసవిలో ఎండ తీవ్రత వల్ల ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. కూలర్ ఉంటే నిద్ర పోయేందుకు చల్లగా ఉంటుంది. జమ్మికుంట పట్టణంలో అన్ని రకాల కూలర్లున్నాయి. మేం రూ.4,000 కూలర్‌ను కొనుగోలు చేసినం.

– మహేశ్, కొనుగోలుదారుడు, జమ్మికుంట

అమ్మకాలు బాగున్నాయి



ఈ సంవత్సరం ఫిబ్రవరిలో సీజన్ ప్రారంభమైంది. కానీ మార్చిలో కొనుగోళ్లు అధికంగా జరిగాయి. పేద, మధ్యతరగతి వారు లోకల్ కూలర్లను ఎక్కువ కొనుగోలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లోకల్, ఫైబర్ కూలర్లు ఎక్కువ అమ్ముడుపోతాయి.

– అశోక్, అశోక్ ఎలక్ట్రానిక్, హోమ్‌నీడ్స్ యజమాని, జమ్మికుంట

భూ భారతితో సమస్యలు పరిష్కారం

- కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్: భూభారతి చట్టంతో గ్రామ స్థాయిలో భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో భూభారతి చట్టంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతితో కిందిస్థాయి అధికారులు కూడా ఏళ్లనాటి సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతిలో నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి, సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ఆర్డీవో రమేశ్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, తహసీల్దార్ కనకయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి: గుమ్లాపూర్ గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్, రఘుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గంగాధర: రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కేంద్రాల్లోనే అమ్ముకోవాలని మార్కెట్ చైర్‌పర్సన్ జాగిరపు రజిత సూచించారు. ముప్పిడిపల్లి, కోట్లనర్సింహులపల్లి గ్రామాల్లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని, వెంటవెంటనే ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న రజిత

మానకొండూర్: గట్టుదుద్దెనపల్లి, ఖాదర్‌గూడెం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, కనకం కుమార్, నీరటి మొగిళి, మహేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు


ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి: మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.1.50కోట్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిప్పర్తి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలో ఎమ్మెల్యే చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు పురం రాజేశం, వల్లాల కృష్ణహరి, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతిగౌడ్, గుర్రం రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న వాకర్స్ సంఘం సభ్యులు

రూ.18లక్షలు మంజూరు


చొప్పదండి: చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల వాకర్స్ క్రీడామైదానంలోని వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, ప్రహరీ నిర్మాణానికి రూ.18లక్షల నిధులు మంజూరైనట్లు సభ్యులు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. గోడకు రూ.15లక్షలు, వాకింగ్ ట్రాక్ కోసం రూ.3లక్షలు కాంగ్రెస్ నాయకుడు గంగయ్య ద్వారా ఎమ్మెల్యే మంజూరు చేశారన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదు


మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

జమ్మికుంట: ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి విరమణ తప్పదని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. శనివారం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు అంతం రాజిరెడ్డి విరమణ కార్యక్రమం నిర్వహించారు. రాజిరెడ్డి 36 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ ఉద్యోగంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎంఈవో హేమలత, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం దబ్బెట రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానకొండూర్ సీఐగా సంజీవ్ బాధ్యతల స్వీకరణ




మానకొండూర్: మానకొండూర్ సీఐగా సంజీవ్ శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ సీఐగా ఇక్కడ విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణను బదిలీ చేస్తూ మల్టీజోన్ వన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా వరంగల్‌లో సీబీఎస్‌లో విధులు నిర్వహించిన సంజీవ్‌ను మానకొండూర్ సీఐగా నియమించడంతో శనివారం బాధ్యతలు స్వీకరించారు.

రైతులకు అదనపు రుణాలు మంజూరు

హుజూరాబాద్: పట్టణంలోని కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాకమిటీ ఆధ్వర్యంలో పంట రుణాల మంజూరుపై సమావేశం జరిగింది. రైతులకు పంట ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరమున్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ హైకోర్టులో వాజ్యం వేశారు. దానికి సంబంధించి మండల న్యాయ సేవాకమిటీ ఆవరణలో సమావేశం జరిగింది. మండల న్యాయ సేవాకమిటీ చైర్మన్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. బ్యాంకుల నుంచి పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేట్ అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నట్లు తెలిపారు. అప్పుల బాధలో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడీఏలు సునీత, శ్రీధర్, బ్యాంక్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.


‘లివర్ పాడవడానికి మద్యం ఒక్కటే కారణం కాదు’

కరీంనగర్‌టౌన్: లివర్ పాడవడానికి మద్యం ఒక్కటే కారణమనే అపోహ ప్రజల్లో ఉందని, మద్యంతోపాటు అధిక బరువు ఉండడం, ఇన్‌ఫెక్షన్లు కూడా కారణమవుతాయని మెడికవర్ వైద్యులు అన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా నగరంలోని సర్కస్‌గ్రౌండ్‌లో శనివారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడారు. మనిషి ఆరోగ్య క్రమశిక్షణ పాటిస్తే అన్ని అవయవాలు భద్రంగా ఉంటాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే మితంగా తీసుకుంటూ రోజూ గంట వ్యాయామం చేయాలన్నారు. ముఖ్యంగా లివర్ పనితీరును బట్టే శరీరంలోని జీర్ణక్రియలు సక్రమంగా పనిచేస్తాయని ఎతలిపారు. మద్యం సేవించే వారు అల్ట్రాసౌండ్ చేసుకొని ఫ్యాటీ లివర్ ఉంటే డాక్టర్‌ను సంప్రదించి సరైన వైద్యం తీసుకుంటే ఎక్కువ రోజులు లివర్‌ను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు దిలీప్‌రెడ్డి, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు ప్రణీత్, అనెస్థీషియా వైద్యుడు వినయ్‌కుమార్, జనరల్ ఫిజీషియన్ లోకేశ్ బీరకాయల, సూపరింటెండెంట్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, ఆపరేషన్స్ సాయిచరణ్, హెచ్ఆర్‌హెడ్ ఈశ్వర్, వాకర్స్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

విద్యార్థుల సైకిల్ ర్యాలీ



చొప్పదండి: పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు శనివారం పట్టణ వీధుల్లో సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరాలని నినాదాలు చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉమెన్స్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 36 సైకిళ్లను ఉచితంగా అందించారు. 51 స్పోర్ట్స్ డ్రెస్‌లు, మరికొన్ని కుట్టు మిషన్లను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. బాలుర ఉన్నత పాఠశాలలో సౌకర్యాలపై విద్యార్థినులే ప్రచారం నిర్వహించారని తెలిపారు. ఉపాధ్యాయులు కె.శ్రీధర్‌రెడ్డి, యు.జలపతి, ఎండీ జలీల్, సత్యనారాయణ, షరీఫ్, వీరేందర్, కృష్ణ, చంద్రశేఖర్, వేణుమాధవ్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ప్రసాద్, సాగర్‌రావు


నృత్యం చేస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్: ప్రతి విద్యార్థి దశలో గేమ్ చేంజింగ్ ఉంటుందని, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. తిమ్మాపూర్‌లోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ్ 2025 పేరిట నిర్వహించిన కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జేఎన్‌టీయూ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు హాజరై మాట్లాడారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు, యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాలుగేళ్లలో మీరు ఎంచుకునే మార్గాలే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇటీవల నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

హుజూరాబాద్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాయిరూప ఫంక్షన్ హాల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు పారిశుధ్య నిర్మూలన, నివారణ చర్యలకు సంబంధించిన ఎగ్జిబిట్స్ ప్రదర్శన జరగగా.. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. వాటి పనితీరుపై విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. విద్యార్థి స్థాయి నుంచే పరిసరాల పరిశుభ్రత, చెత్తను చెత్తకుండీలో వేయించడం, పారిశుధ్యం లోపిస్తే కలిగే అనర్థాలు వారికి తెలియజేసేలా మున్సిపల్ శాఖ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పారిశుధ్య విభాగంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన లక్ష్మి, రేణుక, మోరే అంజయ్య, కుమార్‌కు బహుమతులు అందజేశారు. మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మసూద్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంఈవో భూపతి శ్రీనివాస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులున్నారు.

పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కౌశిక్ అనే విద్యార్థి ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ అనురాధ తెలిపారు. ఆవుల పద్మశ్రీ గైడ్ టీచర్ నేతృత్వంలో విద్యార్థి కౌశిక్ రోడ్లు, మురుగు కాలువ ఏకకాలంలో శుభ్రం చేసే నమూనా పరికరాన్ని ప్రదర్శించగా.. ఆకట్టుకుంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, డీఈవో జనార్దన్‌రావు, ఎంఈవో భూపతి శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, ఎంపీఐ వేణు చేతుల మీదుగా అవార్డు అందుకుంది.


ఎగ్జిబిట్స్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

ఎగ్జిబిట్స్‌లో ఆయా పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పట్టణానికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్‌కు ప్రథమ బహుమతి రాగా.. ఎంజేపీ పాఠశాల సైదాపూర్ విద్యార్థులకు ద్వితీయ, పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి తృతీయ, శ్రీకాకతీయ హైస్కూల్ విద్యార్థులకు నాల్గో, జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులకు ఐదో, విజ్ఞాన్ నెక్‌స్ట్‌జెన్ విద్యార్థులకు ఆరో బహుమతి లభించినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఎగ్జిబిట్స్ పనితీరును డీఈవో జనార్దన్‌రావు అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యం

గన్నేరువరం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. చాకలివానిపల్లె గ్రామ శివారులో నిర్మించే ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గన్నేరువరం, మైలారం, మాదాపూర్, జంగపల్లి, హన్మాజిపల్లె, గోపాల్‌పూర్, గునుకులకొండాపూర్ గ్రామాల్లోని ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తహసీల్దార్ నరేందర్, ఏవో కిరణ్మయి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, ఏఈలు మంజుల, స్నేహజ్యోతి, ఏపీఎం లావణ్య, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


గన్నేరువరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

క్రైం కార్నర్..

చికిత్స పొందుతూ యువతి మృతి

వీణవంక: గంగారం గ్రామానికి చెందిన కొండబోయిన ప్రియాంక(23) అనే యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో సమస్యలు ఎక్కువవడంతో జీవితం మీద విరక్తి చెంది మార్చి 25న ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబీకులు గమనించి కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ఏడుగురిపై కేసు

జమ్మికుంట: అదనపు వరకట్నం తీసుకురావాలని వేధింపులకు పాల్పడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శనివారం తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన స్వర్ణలత, భూపాలపల్లికి చెందిన కన్నమాల సాయిరాంకు 2023లో వివాహం జరిగింది. కొంతకాలంగా అదనంగా కట్నం రూ.5లక్షలు తీసుకురావాలని సాయిరాం, అత్త, మామ ఆదలక్ష్మి, అనంత రాములు, బావ, తోటి కోడలు రాము, మౌనిక, ఆడపడుచు, భర్త మేక శరణ్య, అశోక్ శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

యువకులకు తీవ్ర గాయాలు

హుజూరాబాద్: చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తోకలపల్లి గ్రామంలో శనివారం హుజూరాబాద్-జమ్మికుంట ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. హుజూరాబాద్ పట్టణానికి చెందిన దండుగూడెం హరిచరణ్, గండ్రకోట రాజశేఖర్ ద్విచక్ర వాహనంపై జమ్మికుంట వైపు వెళ్తున్న క్రమంలో తోకలపల్లి వద్ద వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. హరిచరణ్, రాజశేఖర్‌లిద్దరూ వాహనంపై నుంచి కింద పడటంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారమందించారు. చికిత్స కోసం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా.. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

ప్లాస్టిక్ డబ్బాలో శునకం తల

చిగురుమామిడి: కొండాపూర్ గ్రామంలో చిన్న కుక్క పిల్లలున్న తల్లి శునకం తల ప్లాస్టిక్ డబ్బాలో ఇరుక్కుంది. శ్వాస ఆడక, నీరు, ఆహారం లేకుండా ఇబ్బందులు పడుతుండగా.. స్థానిక పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా డబ్బాను తొలగించారు. శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. పంచాయతీ సిబ్బంది లింగయ్య, కారోబార్ బింగి గణేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ సాంబరాజు, జోహిత్, కరుణ కలిసి డబ్బా తొలగించేందుకు సహాయ సహకారాలందించారు. పంచాయతీ కార్యదర్శి అమృతవర్షిణి మాట్లాడుతూ.. కొన్ని నెలలుగా ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరినా వినడం లేదన్నారు.

